# నరుడి బతుకు నటన




"సీతా! సీతా!..."

సుబ్బరామయ్య పిలుపుకి మెల్లగా కళ్ళు తెరిచింది సీతమ్మ.

"త్వరగా లే సీతా"


లేచి ఆవులిస్తూ "బంగారం లాంటి కలపాడు చేశారు" అందావిడ.


"కలలన్నీ కల్లలేనే. అవునూ కాటికి కాళ్ళు చాచుకున్న నీకూ నాకూ కమ్మని కలలు రావడమేమిటి?!

"నిజమండీ..."

"ఆ కలలో దేవుడు కనిపించాడా, స్వర్గం కనిపించిందా?"

- సింహప్రసాద్


ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రిక న్యూజెర్సీ తెలుగు కళాసమితి
రాజాలక్ష్మీ ఫౌండేషన్ । 1997 సంయుక్తంగా నిర్వహించిన
కథల పోటీలో ద్వితీయ
బహుమతి పొందిన కథ
3HM 33
Chidambar



## 'నరుడి బ్రతుకు నటన'

ఇదివరకు మద్రాసులో ఎవరైనా చనిపోతే వారింటి కొచ్చి ఏడ్వటానికి 'కిరాయి ఏడ్పు గాళ్ళ'ని ఏర్పాటు చేసుకునేవారని ఒక పెద్దాయన చెప్పేవారు.

జపాన్‌లో కాబోలు ఓల్డ్ ఏజ్ హోంలో వున్న తల్లిదండ్రుల్ని ఎవ్వడైనా వెళ్ళి పలుకరించేంత 'ఓపిక' లేక ఏజెంట్ల ద్వారా ఆ పని చేస్తుంటారని పత్రికల్లో చదివాను.

మన దేశంలో కూడా కుటుంబ వ్యవస్థ మరింతగా కుంచించుకు పోతున్నది. వృద్ధ శరణాలయాలు మెల్లగా వుంజుకుంటున్నాయి. బంధాలు బంధనాల్లా కనిపిస్తున్నాయి.

ఈ మూడిట్లనీ ముడి వేస్తూ రేపటి స్థితిని వూహిస్తూ రాసిన కథ ఇది. బంధుత్వాలు మరీ ఇంత దారుణంగా ఫార్సుగా మారకూడదన్న ఆవేదనతో రాసిన ఈ రచన కొందరినైనా కదిలిస్తుందని నా ఆశ.

– సింహ ప్రసాద్

---

"కొడుకు కోడల్తో మనవల్తో కలిసి మనమంతా ఒకే ఇంట్లో ఉన్నట్లు.."

ఆవిడ గొంతు గాద్గదికమయ్యింది. కళ్ళల్లో కన్నీటి అల చిట్లింది.

ఆయన మొఖం తెల్లబడింది. గంభీరంగా ఉండిపోయారో క్షణం. మెల్లగా వేదాంతపు నవ్వు మొలిచిందాయన పెదాల మీద.

"పిచ్చిదానా! కలలో జరిగితే ఇలలో జరగదంటారు గాని అలాంటి పిచ్చి పిచ్చి వూహలు వుట్టనివ్వకు. వుట్టనిస్తే అశాంతి వూలు, దుఃఖపు కాయలూ కాస్తుంది. వూ ఆ గొడవకేం గాని త్వరగా లేచి తెములు సీతా. ఇవాళ మనబ్బాయీ కోడలూ పిల్లలూ వస్తున్నారుగా"

అయోమయంగా చూసిందామె.

"అలా చూస్తావేమిటే కాలున్న ఫోన్ వచ్చిందని చెప్పానుగా.."

"సుబ్బరామయ్య గారికీ సీతమ్మ గారికీ ఈవేళ పండగన్నమాట. క్రితం జన్మలో బంగారు వూలతో పూజ చేసుంటారు. అందుకే మీకోసం కలవరించే కొడుకు పుట్టాడు" మరో వృద్ధుడు ప్రకాశం అన్నాడు.

"కోడలు పిల్లలు కూడా వస్తున్నారని చెప్పింది సీతమ్మ. ఎంతో దూరాన ఉన్నా పెద్ద ఆఫీసరుగా పనిచేస్తున్నా కూడా మిమ్మల్ని మరచి పోకుండా చూడటానికి రావటం మీ అదృష్టం. పూర్వజన్మ సుకృతం. ఈ వయస్సులో ఏ తల్లికైనా తండ్రికైనా అంతకంటే భాగ్యం ఏం కావాలీ!" కళ్ళొత్తుకుంది మరో వృద్ధురాలు కాంతమ్మ.

భర్త మొఖంలోకి చూసింది సీతమ్మ. ఆయన కళ్ళేదో చెప్పాయి. ఉత్సాహం తెచ్చుకుని లేచిందామె.

"నాకో ముద్ద పడెయ్యాలని చెప్పి దూరంగా పారిపోయిన నా కొడుకు గుర్తొస్తున్నాడు సుబ్బరామయ్యా. నీకు చెప్పానా వాడు గొప్ప నటుడు. జీవిత రంగం మీద కూడా నటిస్తుంటాడు" కాడ్పేశాడు ప్రకాశం.

"వూరుకో ప్రకాశం. కొందరు కొడుకులంతే. వున్నామ నరకంలో పడేసి మరీ పోతారు. గుండెరాయి చేసుకోవాలి. తప్పదు. మా అబ్బాయి వస్తాడుగా. వాడిలో నీ కొడుకుని చూసుకొని తృప్తి పడుదువి"

ఏదో గొణుక్కుంటూ వెళ్ళిపోయాడు ప్రకాశం.

అవాళ సుబ్బరామయ్య సీతమ్మల వుత్రరత్నం తల్లిదండ్రుల్ని చూడటానికొస్తున్నట్టు 'సీనియర్ సిటిజన్స్ హోమ్' అని బోర్డూ 'ఓల్డేజి హోమ్' అనీ 'వృద్ధుల శరణాలయం' అనీ వాడుక పేర్లు గల ఆ హోమ్ కాని హోమ్‌లోని అందరికీ తెలిసిపోయింది.

సాధారణంగా అయిన వాళ్ళు వృద్ధుల్ని ఆ హోమ్‌లో చేర్పించి వెళ్ళిపోతారు తప్ప ఎవరో గాని తొంగి చూడరు. మొదట్లో నెలనెలా మనిషికి ఎనిమిదొందలు చొప్పన పంపించేస్తుంటారు. అందుకే ఆర్థిక వసరులున్న వారు పొలం పంట లేక ఇంటి అద్దె వేరుగా శరణాలయానికి కందేట్లు ఏర్పాట్లు చేసుకుంటారు.

ఏదైనా శుభాశుభ కార్యాలొచ్చినప్పుడు మాత్రం వచ్చి వారిని తీసుకెళ్ళి ఒకటి రెండు రోజులుంచుకుని పంపేస్తుంటారు. అవే వారికి పండుగ రోజులు. వాటికోసం నిరీక్షిస్తూ నిట్టూరుస్తుంటారు. నిట్టూరుస్తూ నిరీక్షిస్తుంటారు.

సుబ్బరామయ్య దంపతులు మూడు నెలల క్రితమే ఆ హోమ్‌లో చేరారు. వారి అబ్బాయి వాణిజ్య పన్నుల శాఖలో ఉన్నతాధికారి. సిటీలో ఉంటున్నాడు.

అతడూ కోడలూ ఎప్పుడూ బిజీగా ఉంటారనీ ఇంట్లో తమకేం తోచేది కాదని అక్కడి వాతావరణం, అలవాట్లు వచ్చలేదనీ అందుకే తమ వయసు వారితో కలిసి కాలం గడపాచ్చని ఇందులో చేరామని చెప్పేవారు.

"నిజం చెప్పండి. మిమ్మల్ని మీ కొడుకూ కోడలూ సరిగా చూడవందున వచ్చారు కదూ? కొడుకులంత స్వార్థ పరులూ దుర్మార్గులూ భూమ్మీద మరెక్కడా ఉండరు కదూ" అని అడి

గారంతా.

కాదు కదన్నారాయన. తన కొడుకెంత మంచివాడో కోడలెంత వున్నతురాలో వర్ణించి చెప్పేవారు.

అంతా ఆయన్నీ ఆయన అదృష్టాన్నీ అభినందించి తమగోడు వెళ్ళబుచ్చుకున్నారు. తమని కడుపున బుట్టిన వాళ్ళే పురుగుల్లా చూసే వారనీ ఏడుస్తూ చెప్పేరు. వాళ్ళ కోసం వాళ్ళ బాగు కోసం తామెంత చేసిందీ ఎన్ని అవస్థలు పడిందీ ఏకరువు పెట్టేరు.

ఒకే రకం పక్షులన్నీ ఒకే చోటకి చేరినట్టు అయిన వాళ్ళ నిర్లక్ష్యానికి బలైన వాళ్ళంతా ఒకే చోటుకి ఓల్డేజ్ హోమ్‌కి చేరుకున్నట్టు అర్థమైపోయింది సుబ్బరామయ్యకి.

సానుభూతి చూపి ఓదార్చారు.

ప్రతిరోజూ సుబ్బరామయ్య కొడుకు ఔన్నత్యం గురించి ఆదరణ గురించి కథలు కథలుగా చెప్పించుకుని మురిసిపోయేవారంతా.

"నీ కొడుకు అంతవాడు ఇంతవాడు అంటున్నావు. నువ్వొచ్చి నెల దాటినా మీ అతీగతీ కనుక్కోడానికి ఒక్క సారీ రాలేదేం?" అని ప్రశ్నించాడు మునలాయన. లోకంలో మంచి కొడుకులుంటారంటే నమ్మలేనంత అనుభవం ఉందాయనకి మరి.

"నీ కొడుకుని ఎప్పుడెప్పుడు చూద్దామా ఎప్పుడు అక్కున చేర్చుకుని పొంగిపోదామా అని ఉంది నాకూనూ" అన్నాడు ప్రకాశం.

"మీకు తెలీందేముంది. మావాడికి పని ఒత్తిడి ఎక్కువ. పైగా మన ప్రభుత్వాల ఖజానా ఖాళీ అయిపోయిందిగా. అందుకని పన్నుల వసూళ్లు ఉధృతం చేశారు. మావాడు చాలా సిన్సియర్. ఎవర్నీ వదలడు. వ్యాపారస్తుల ముక్కు పిండి మరీ పన్నులు వసూలు చేస్తుంటాడు" అని చెప్పారాయన.

మరో నెల గడిచింది. ఈలోగా చాలా సార్లు ఫోన్లు వచ్చాయిగాని మనిషి రాలేదు. సీతమ్మ కూడా బెంగ పెట్టుకుంది. తన మిత్రుడు ఫోన్ చేయగా ఆ విషయాలన్నీ ఏకరువు పెట్టారు. ఏదోటి చెయ్యాలనుకున్నారు. మరి రెండ్రోజులకి ఫలానా రోజున తన కొడుకు సకుటుంబంగా వస్తున్నట్టు ఘనంగా చెప్పారందరికీ సుబ్బరామయ్య.

అంతా ఆ దంపతులకన్నా మిన్నగా ఆ వరాల పుత్రుడి కోసం ఎదురు చూస్తున్నారు.

"ఏమిటి సుబ్బరామయ్యగారూ ఇవాళ మీ అబ్బాయి వస్తున్నాట్టగా వార్డెన్ చెప్పాడు. ఎన్నింటికొస్తారు?" ఓల్డేజిహోం డైరెక్టర్ ప్రత్యేకంగా వచ్చి అడిగారు.

"పదకొండు గంటలకల్లా రావచ్చు"

"వీలుచూసుకుని ఆ టైమ్ కల్లా రావడానికి ప్రయత్నిస్తాను. అయినా మీరు కూడా ఈ హోమ్ గురించి రెండు మంచి మాటలు చెప్పండి. మీకు తెలుసు కదా. మానవసేవ చెయ్యాలని దీన్ని స్థాపించాంగాని లాభాలు దండుకుందామని కాదు. దీన్నింకా డెవలప్ చెయ్యాలని వారానికోసారి అందర్నీ డాక్టర్ చేత చెకప్ చేయించాలనీ అనుకుంటున్నాం. దానికి చాలా ఫండ్స్ కావాలి. మీ అబ్బాయి ఇక్కడి వ్యాపార ప్రముఖులకో మాట చెబితే విరాళాలొచ్చి పడతాయి. చెప్పిస్తారు కదూ!"

"మా వాడు చాలా స్ట్రిక్టు. అయినా చెప్పి చూస్తాన్లెండి..."

ఆయన అటు వెళ్ళగానే "ఇతగాడ్ని నమ్మి విరాళాన్ని ఇతడి చేతిలో పోయింకొద్దు. మూడొంతులు మింగేస్తాడీ గుంట నక్క వెధవ.." అన్నారొకరు. ఇంకెవరో వంత పాడారు.

నవ్వి పూరుకున్నారు సుబ్బరామయ్య.

సరిగ్గా పదకొండు గంటలకు మారుతి *1000* వచ్చి ఆగింది. అందులోంచి సూటూ బూటూ నల్ల కళ్ళద్దాలూ ధరించిన ముప్పై అయిదేళ్ళ యువకుడు, అతిగా సింగారించుకున్న ఓ పడచూ దిగారు.

"అబ్బాయి" గట్టిగా అరిచి సమీపించారు సుబ్బరామయ్య పరమానంద పడిపోతూ.

దిక్కులు చూస్తోన్న అతగాడు ఆయన్ని గుర్తుపట్టి 'హాయిడాడ్' అని అరిచాడు. సంతోషంగా ఎదురొచ్చి చేతులు పట్టుకుని ఆప్యాయంగా నిమిరాడు.

ఆ పడుచు ఏమిటని భుజాల చుట్టూ కప్పకొని వచ్చి నమస్కరించిందాయనికి.

"ఇవన్నీ నాకెందుకమ్మా. అదిగో ఆ మూల బిక్కు బిక్కుమని మీ కోసం చూస్తోంది చూడు మీ అత్తగారు అవి డకు పెట్టు సంతోషిస్తుంది" అంటూ సీతమ్మని చూపించారు.

ఆమె వెళ్ళి సీతమ్మ కాళ్ళకి నమస్కరించగా లేవనెత్తి అక్కున చేర్చుకుందావిడ. కళ్ళు కన్నీటి వాగులయ్యాయి.

కార్లోంచి డ్రైవర్ పాకెట్లూ పళ్ళ బుట్టలూ తెచ్చాడు.

పాకెట్లోంచి కొత్త బట్టలు తీసి అందరికీ చూపి సుబ్బరామయ్య దంపతులకిచ్చాడతడు. బుట్టలోని యాపిల్స్‌నీ చక్రకేళీల్నీ అందరికీ తలోటీ ఇచ్చి మిగతావీ స్వీట్స్ పాకెట్టూ సీతమ్మకిచ్చాడు.

"ఇక్కడెలా ఉంది డాడ్. మీరెలా ఉండగల్గుతున్నారో గాని మీరు లేనందున మేం చాలా మిస్సవుతున్నాం. అంతా అక్కడే కలిసి ఉందామంటే వినరు. మీ పంతమే మీది. ఈ వాతావరణమూ అదీ చూస్తోంటే వీళ్ళు బాగా మెయిన్‌టేన్ చేస్తున్నట్టున్నారు. మీకిక్కడ ప్రశాంతంగా ఉంటే అదే పదివేలు"

"చాలా బావుందిరా. పొద్దుటే యోగ ప్రార్థనలు ఎవరిష్టమొచ్చినట్టు వారు చేసుకోవచ్చు సాయంత్రం షికార్లు వాకింగూ కాలక్షేప కార్యక్రమాలూనూ. భోజనం బాగుంటోంది. ఇహ టీవీ ఇరవై నాలుగ్గంటలూ వస్తూనే ఉంటుంది"

"మీరు సంతోషంగా ఉన్నారు. దటీజ్ ఫర్‌మీ."

"పిల్లల్ని కూడా తీసుకు రావలసిందిరా"

"ట్రై చేశాను. కుదర్లేదు. వాళ్ళకిప్పుడు ఎగ్జామ్స్ జరుగుతున్నాయి. నెక్స్ట్ టైం తప్పక తీసుకొస్తాను డాడ్. మమ్మీ మీ ఆరోగ్యం ఎలా ఉంది. ఆ మధ్య వచ్చినట్టు మళ్లీ దగ్గు రాలేదు కదా" సీతమ్మ నడిగాడు.

"దగ్గా? నాకెప్పుడొచ్చిందీ..."

"అదే ఆ మాసం వీకెనెస్..."

"దానికీమధ్య మతి మరుపూ పరధ్యానం ఎక్కువయ్యాయిలే. అన్నీ ఇట్టే మర్చిపోతుంది. ఇక్కడికొచ్చేక దాని ఆరోగ్యం కుదుట పడిందిలే. ఈ గలీ నీరు పడ్డాయి. మాగొడవకేం గాని ఈ మధ్యేమైనా తిమింగలాల్ని పట్టావా?" సబ్బరామయ్య అడిగారు.

"అంటే..."


"అదేరా సంఘ వ్యతిరేక శక్తుల్ని..."

"ఓహ్. అదా. మీరు భలేగా మాట్లాటం నేర్చుకున్నారే" పడీపడీ నవ్వి అన్నాడు. "మొన్నామధ్య నార్త్ ఇండియాకు చెందిన టూరిస్ట్‌వేన్ అడుగున హెరాయిన్ దాచి స్మగ్లింగ్ చేస్తోంటే పట్టుకున్నవాను. యాభై లక్షల విలువుంటుందనుకో. ప్రభుత్వం నాకు రివార్డ్ ప్రకటించింది కూడా"

"కంగ్రాట్స్ మైబోయ్. నువ్విలాగే మరిన్ని విజయాలు సాధించాలి. మనింటి పేరు నిలబెట్టాలిరా" ఆనంద బాష్పాలు రాల్చారాయన.

తన మిత్రుల్ని పరిచయం చేశారాయన. ప్రకాశాన్ని చూసి తడబడ్డాడతను. ఆయన చూపులు అనుమానాస్పదంగా అనిపించటంతో తలతిప్పేసుకున్నాడు.

## ఎలాగైనా తిరుగుతా



సల్మాన్‌ఖాన్‌కు, రాఖీకి అసలు పడదు. 'కరణ్–అర్జున్' సినిమాలో ఆమెకు కొడుకుగా నటించాడు సల్మాన్. ఒకసారి ఉక్కపోతగా వుండేసరికి సల్మాన్ కాస్ట్యూమ్ తీసేసి నిక్కరుతో తిరగసాగాడు. అది చూసిన రాఖీ 'సిగ్గులేకుండా నిక్కరుతో తిరుగుతావా. మీ నాన్నకు చెప్తా' అందట. వెంటనే చెప్పకుంటే చెప్పకో, నేను మాత్రం నా యిష్టం వచ్చినట్టు తిరుగుతా అన్నాడట.

"మావాడ్ని చూడాలని, మాట్లాడాలని ఎంతో ఉబలాట పడ్డవాడివి అలా బెల్లం కొట్టిన రాయిలా ఉండిపోయావేం? మావాడు అసలు సిసలు హీరోలాలేడూ?" ప్రకాశాన్నడిగారు సుబ్బరామయ్య.

తలాడించాడాయన. ఆయన కళ్ళల్లో కదిలిన నీరు ఏదో చెప్పగా భుజాలమీద అనునయంగా చేయివేసి నొక్కారు. కళ్ళతోనే ఓదార్చారు సుబ్బరామయ్య.

"ఇక వెళ్తాం డాడ్. మీరిక్కడ ఎన్నాళ్ళు హేపీగా అనిపిస్తే అన్నాళ్ళు ఉండండి. ఎప్పుడైనా అసంతృప్తిగా ఫీలయితే మాత్రం నాకు ఫోన్ కొట్టండి ఆఘమేఘాల మీదొచ్చి తీసుకెళ్తాను"

"నీ సంగతి నాకు తెలియదూ. అలాగేరా. ఈ సారొచ్చినప్పుడు పిల్లల్ని తీసుకురావడం మర్చిపోకు. వాళ్ళ ముద్దు మాటలు విని చానాళ్ళయ్యింది"

"ఓకే ఓకే"

వాళ్ళిద్దరూ మారుతీలో వెళ్ళిపోయారు.

ఏడుస్తూ కూలబడింది సీతమ్మ.

కళ్ళు తుడుచుకున్నారు సుబ్బరామయ్య.

"మీ కొడుకూ కోడలూ చాలా బుద్ధిమంతులు. ఎంత అభిమానంగా ప్రవర్తించారు. ఎన్నెన్ని తెచ్చారూ! మా పిల్లలూ ఉన్నారు ఎందుకూ. ఎప్పుడు చస్తామా అని చూస్తున్నారు. ఈ ఖర్చు తగ్గిద్ది కదా మరి" అన్నారొకరు.

అవునన్నారింకొకరు. మొత్తానికంతా సుబ్బరామయ్య దంపతులు చాలా అదృష్టవంతులని తేల్చేశారు. ప్రాణప్రదంగా చూసుకునే కొడుకుతో కలిసి ఉండకుండా అనాధలా ఆశ్రమంలో ఉంటున్నందున సుబ్బరామయ్యకి గర్వం ఎక్కువనీ, పంతాల మనిషనీ నిర్ణయించేశారు కూడా.

ఆవేమీ పట్టించుకోకుండా భార్యను తీసుకుని గార్డెన్లోని పెద్ద చెట్టు నీడకి వెళ్ళారు. ఆమె ఇంకా కళ్ళు తుడుచుకుంటూనే ఉంది.

"పూరుకోవే. ఎవరైనా పసిగడితే అంతా రసాభాస అవుతుంది..."

"అబ్బాయి గుర్తొస్తున్నాడండీ..."

"వాడికేం నిక్షేపంలా ఉన్నాడు గాని అనవసరంగా వాడి గురించాలోచించి మనస్సు పాడు చేసుకోకు"

ఆయన ఒళ్ళో తల పెట్టుకుని బావురుమందామె. ఓదార్పుగా ఓదార్పుగా గుండె దిటవు చేసుకుంది సీతమ్మ.

"కొడుకేమో పెద్ద ఆఫీసరు. మనమేమో దిక్కులేని పక్షులం"

"పిచ్చిదానా. మనస్సు కురసైనప్పుడు ఎన్ని పెద్దహోదాలున్నా జరిగేదేమీ ఉండదు"

"బాగా చెప్పావు" అంటూ వచ్చాడు ప్రకాశం. "నీ కొడుకు చాలా బాగా నటించాడు సుబ్బరామయ్యా"

"నటించడం ఏమిటి?" విస్తుబోతూ అన్నారు.

"దాన్ని జీవించడం అనాలి కాబోలు"

"నాకేం అర్థం కావట్లేదు"

"నలుగుర్లో నీ కొడుకు చిన్నబోకూడదని నవ్వుల పాలు కాకూడదని నువ్వీ నాటకాన్ని ఏర్పాటు చేశారని నాకు తెలుసు"

"ఎ... ఎలా తెలుసు?"

"కన్న తండ్రిని పోషించాలని దూర ప్రాంతానికి ట్రాన్స్ఫర్ చేయించుకు వెళ్ళి పోయిన వాడ్ని వాడెంత పెద్ద నటుడైనా నరే పట్టలేనా చెప్పు?"

"అంటే...?"

"నీ కొడుకుగా నటించడానికి వచ్చినవాడే నాకొడుకు!"

## హైకూలు

1. చెరువు చుట్టూ
తాడి చెట్లు
బ్లాక్ కాట్ కమెండోల్లా

2. అందమైన 'ఆకాశానికి'
చెట్టు 'ప్రియుడు' వదిలిన
ప్రేమలేఖలు 'పిట్టలు'

3. చింత చిగురు
తిందేమో
కోయిల పుల్లగాపాడుతోంది

4. ఆకాశానికి
ఏం పనిలేనట్లున్నది
నాతో పాటే తిరుగుతున్నది

5. బీహార్ వెళ్ళొచ్చాను
అప్పటి నుండి 'అన్నం' తినాలనిపించడం లేదు
గడ్డితప్ప'

6. మా'పొలంలో
తాడి చెట్టు ఈత చెట్టు పక్కపక్కనే
అమితాబ్, జయబాదురీల్లా.

కె. ఎస్. ఎస్ ప్రసాద్ చౌదరి

